RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 20 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 298



## భార్యపై గొడ్డలితో దాడి చేసిన భర్త

2లో

# అక్రమార్కులను వెంటాడుతున్న చిరుత.... ఈ చిరంజీవి



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఇష్టారాజ్యంగా భూములు ఆక్రమించుకున్న వారికి 'చిరు' చెమటలు పట్టిస్తున్నారు అధికారులు.కూటమి ప్రభుత్వం భూ కుంభకోణాలపై ఉక్కు పాదం మోపింది. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, అక్ర మార్కుల కు ఇప్పటికే మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాలతో, మార్కాపురం తహశీల్దార్ చిరంజీవి వడివడిగా అడుగులు వేస్తున్నారు. గత ప్రభుత్వం లో కొందరు నాయకులు, అధికారులను ప్రలోభ పెట్టి,దేవాలయాల భూములు,చెరువు పోరంబోకు, కుంట పోరంబోకు, అసైన్డ్ భూములు ఇలా జాగ కనిపిస్తే చాలు పాగా వేశారు. ప్రధాన రహదారుల వెంట ఉన్న ప్రభుత్వ భూములను కబ్జా చేయడమే కాకుండా, ప్లాట్లు వేసి అమ్మేసిన ఘనులు ఈ మండలం లో చాలా మందే ఉన్నారు. ల్యాండ్ గ్రాబింగ్ చట్టం కింద తహసిల్దార్ చిరంజీవి అక్రమార్కుల భరతం పడుతున్నారు.



### - రెవిన్యూ సదస్సులో సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్న వైనం

మండలం లో పలు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. చాలా గ్రామాల్లో ఇలాంటి ఆక్రమణల వ్యవహారాలే పథాకస్థాయిలో వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఏకంగా భూ ఆక్రమణ దారులకు జైలు శిక్ష తప్పదు అని హెచ్చరించారు. రెవెన్యూ సదస్సు పూర్తి అయ్యే సరికి ఆక్రమించుకున్న భూములను తిరిగి అధికారులు స్వాధీనం చేసుకుంటున్నారు. మార్కాపురం పట్టణం, మండలం లో ఇప్పటికే అధికారులు విలువైన దేవాలయ భూములు స్వాధీనం చేసుకుని కంచె ఏర్పాటు చేశారు. హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. మండలంలోని ఇడుపూరు, దరిమడుగు గ్రామాలలో గత ప్రభుత్వంలో వైసీపీకి చెందిన కీలక నేత, మాజీ ప్రజా ప్రతినిధి,ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కోట్ల రూపాయలు దండుకున్నారని గ్రామస్తుల ఆరోపణలు చేశారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాలతో సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ సూచనల మేరకు తహశీల్దార్ చిరంజీవి రంగంలోకి దిగారు. రానను కున్నారా? రాలేనను కున్నారా అనే రీతిలో తహశీల్దార్ చిరంజీవి ఆక్రమణలకు గురైన భూములను స్వాధీనం

2లో

# ఏఎంసి అభ్యర్థి రేసులో ఎవరు ?




- కమ్మ కా...రెడ్ల కా..?
- అభ్యర్థి ఎంపికలో ఇబ్బందులు పడుతున్న అధిష్టానం
- పోటాపోటీగా సిఫారసులు

అగ్ని న్యూస్,ఎర్రగొండపాలెం (డిసెంబర్ 19):

యర్రగొండపాలెం వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ( ఏఎంసి) ఎన్నికలు రంజుగా మారుతున్నాయి. అభ్యర్థిని ఎంపిక చేయడానికి ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. ఎర్రగొండ పాలెం నియోజకవర్గం అంటేనే ఆది నుండి నేటి వరకు రాష్ట్ర స్థాయిలో చర్చ జరిగే పరిస్థితి. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో నామినేటెడ్ పోస్టుల ఎంపికలు అధిష్టానానికి తలనొప్పిగా మారాయి. గత ప్రభుత్వంలో సునాయాసంగా అభ్యర్థి ఎంపిక జరిగింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీలు ఉండడంతో అభ్యర్థుల ఎంపిక కత్తి మీద

2లో

# రక్షణ కరువు....! ఆదమరిస్తే ఇక అంతే..!!

- విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం
- పట్టించుకోని పురపాలక శాఖ





(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

పక్కనే పాఠశాల వందల సంఖ్యలో విద్యార్థులు నిత్యం అక్కడే ఆటలాడుకుంటుంటారు. ప్రధానమైన రహదారి కావడంతో నిత్యం ప్రజలు సంచరిస్తుంటారు. ఇలా బహిరంగంగా ఉన్న ప్రదేశంలో ట్రాన్స్ఫార్మర్ అంతే బహిరంగంగా బయటకు ప్రమాదకర వైర్లతో దర్శనమిస్తుంటుంది చుట్టూ

2లో

## భార్యపై గొడ్డలితో దాడి చేసిన భర్త

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 19):మార్కాపురం పట్టణం సమీపంలోని ఏక లవ్య కాలనీలో భార్యపై, భర్త చిన్న కొండయ్య గొడ్డలితో దాడి చేసిన సంఘటన గురువారం జరిగింది. ఈ ఘటనలో భార్య మరియమ్మ కు తీవ్ర గాయాలు కాగా, మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. భార్యపై అనుమానంతో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. చిన్న కొండయ్య దోర్నాల మండలం చిన్న గుడిపాడులో వీఆర్వో గా పనిచేస్తున్నాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అక్రమార్కులను వెంటాడుతున్న చిరుత... ఈ చిరంజీవి

మొదటి పేజీ తరువాయి

చేసుకుంటున్నారు. జాతీయ రహదారి-565 పక్కన ఉన్న దరిమడుగు గ్రామ ఇలాఖలో 1.20 ఎకరాలు, ఇడుపూరు రెవెన్యూ ఇలాఖ లో 0.70 సెంట్ల ప్రభుత్వ భూముల లోని ఆక్రమణలను తొలగించారు రెవిన్యూ అధికారులు. ఈ భూమి విలువ సుమారు.8.50 కోట్ల రూపాయలు ఉంటుందని జనం గుసగుసలాడుకుంటున్నారు.

## ఏఎంసి అభ్యర్థి రేసులో ఎవరు ?

మొదటి పేజీ తరువాయి

సామూలా మారింది. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మూడు పార్టీలు ఉన్నా కూడా అభ్యర్థి ఎంపిక మాత్రం తెదేపాకు అనుకూలంగానే ఉంది. ప్రస్తుతం మండలంలో ఏఎంసి ఛైర్మన్ ఎంపిక కమ్మ సామాజిక వర్గానికి ఇస్తారా లేక రెడ్డి సామాజిక వర్గానికి ఇస్తారా అనే చర్చలు జరుగుతున్నాయి. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులలో పలువురు పూర్తిస్థాయిలో పోటీ పడుతున్నారు. ముఖ్యంగా పార్టీ పుట్టుక నాటి నుండి నేటి వరకు పార్టీని అంటిపెట్టుకొని ఉన్న పుల్లలచెరువు మండలంలో, అలాగే ఎర్రగొండపాలెం ప్రాంతంలో సైతం ఆర్థికంగా బలోపేతం చేసిన శనగా నారాయణరెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. నియోజకవర్గ ఇన్చార్జి సైతం ఆయనని మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా నియమించాలని ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా అమాని గుడిపాడు గ్రామానికి చెందిన మరొక అభ్యర్థి చిట్యాల వెంగల్రెడ్డి సైతం పోటీకి అర్హుడే అంటూ ఆ ప్రాంత ప్రజలు తెలియజేస్తున్నారు. మరొక అభ్యర్థిగా పుల్లలచెరువు మండలానికి చెందిన రెంటపల్లి గ్రామ వాస్తవ్యులు బోగోలు సుబ్బారెడ్డి సైతం పదవికి అర్హుడే అంటూ ఆ గ్రామ ప్రజలు అంటున్నారు. మా నాయకుడు పదవులు కోరుకున్నా లేకున్నా, తమ ప్రాంత అభివృద్ధి చెందాలంటే మా మండలానికి ఏఎంసి ఛైర్మన్ పదవి అప్పగించాలని ఆ మండల ప్రజానీకం కోరుతున్నారు. వీరంతా ఒక వర్గానికి చెందిన వారు కాగా, మరొక వర్గానికి సంబంధించి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, పుల్లల చెరువు మండలానికి చెందిన కాకర్ల కోటయ్య, ముఖ్యంగా ఆనతి కాలంలోనే పార్టీ ఉన్నతికి పాల్పడుతూ కష్టకాలంలో సైతం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన పుల్లలచెరువు మండలానికి చెందిన మరొక వ్యక్తి సైతం ఏఎంసి ఛైర్మన్ పదవిని కోరుకుంటున్నారని వార్తలు మండలంలో వినపడుతున్నాయి. మొత్తం మీద మండలంలో ఏఎంసి ఛైర్మన్ పదవి ఎంపిక, ఇన్చార్జ్ కు కత్తి మీద సాము వలె మారిన మాట మాత్రం వాస్తవం. ఏఎంసి అభ్యర్థులుగా కేవలం అగ్రవర్ణాలని ప్రకటిస్తున్నారని, మండలంలో బీసీ, మైనారిటీ, ఎస్సీ ఎస్టీలకు చెందిన పలువురు ఉన్నారని వారిని సైతం అధిష్టానం దృష్టిలో పెట్టుకోవాలని క్రింది స్థాయి వర్గాలు కోరుకుంటున్నాయి... పార్టీ పుట్టుక నాటి నుండి నేటి వరకు బీసీ వర్గాలే అణగారిన వర్గాలే పార్టీ అభ్యున్నతికి కృషి చేసి ఉన్నారని ఏఎంసి ఎంపికలు తమకు ప్రాధాన్యత కల్పించాలని వారు కోరుతున్నారు. గతంలో సైతం గత ప్రభుత్వం కేవలం ఒక వర్గానికి మాత్రమే కొమ్ముకాసి ఉన్నారని తమకు తగిన ప్రాధాన్యత కల్పించలేదని ప్రస్తుత అధికార ప్రభుత్వమైన క్రింది స్థాయి వర్గాలకు ప్రాధాన్యత కల్పించి ఏఎంసి పదవి తమకు అప్పగించాలని వారు కోరుతున్నారు. మొత్తం మీద రానున్న రోజులలో ఎర్రగొండపాలెం మండల ఏఎంసి పదవి ఎంపిక స్థానిక ఇన్చార్జికి కత్తి మీద సామే. స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సక్రమమైన అభ్యర్థికి అధికారం అప్పగిస్తే పార్టీ బలోపేతం జరగటం ఖాయం. కానీ బరిలో మాత్రం అన్ని వర్గాలు పోటీలో నిలిచి ఉన్నాయి. రాజకీయంగా ఎటువంటి చతురత చూపుతారు వేచి చూడాల్సిందే..!

## రక్షణ కరువు....!

మొదటి పేజీ తరువాయి


ఫినిషింగ్ లేకపోవడం ఇతర రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో ఎవరైనా ఆదమరిచి, అలా దగ్గరికి వెళ్తే ఇక అంతే సంగతులు. పట్టణంలోని ఎస్సీ బీసీ కాలనీలో ఈ ట్రాన్స్ఫార్మర్ ని గమనించవచ్చు. పక్కనే ఎలిమెంటరీ స్కూలు, యుపి స్కూలు, వెలుగు కార్యాలయం ఉంటాయి. ఈ కాలనీ లోని ప్రజలు పట్టణంలోని ప్రధాన సెంటర్లకు వచ్చేందుకు ఇదే రహదారిలో ప్రయాణించాలి. రోడ్డు పక్కనే ట్రాన్స్ఫార్మర్, ఎటువంటి రక్షణ కవచం లేకుండా ఉండడంతో పిల్లలు ఆడుతూ ఆదమరిచి ఎప్పుడు దానికి దగ్గర లోకి వెళ్తారో అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు కానీ, పురపాలక శాఖ అధికారులు కానీ, ప్రజల, విద్యార్థుల రక్షణ పట్టించుకోకుండా చోద్యం చూస్తూ ఉండడం పట్ల ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ, పురపాలక శాఖ అధికారులు పట్టణంలోని ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ రక్షణ కవచాలు ఏర్పాటు చేసి, విద్యుత్ షాక్ తో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు వేడుకుంటున్నారు.

## నీటి సంఘం అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన తెదేపా నాయకులు



అగ్ని న్యూస్,పెద్దారవీడు (డిసెంబర్ 19):

పెద్దారవీడు మండలంలోని దేవరాజు గట్టు నీటి సంఘం అధ్యక్షులుగా టిడిపి నాయకులు గుమ్మ అచ్చయ్య ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాగాల ఈశ్వర్ కుమార్,కార్యనిర్వాహణ కార్యదర్శి గొర్ల పెద్ద రామయ్య, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి కోనంగి పెద్ద పాలంకయ్య, గొర్ల నాగయ్యలు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



ఎంపీడీవో హరిప్రియ ఫైల్ ఫోటో ఎన్టీఆర్ జిల్లా



సంతాపం తెలుపుతున్న అధికారులు & సచివాలయ సిబ్బంది

## ఎంపీడీవో హరిప్రియ మృతికి సంతాపం తెలియజేసిన మండల అధికారులు

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 19):

కృష్ణాజిల్లా ఏ కొండూరు మండల ఎంపీడీవో హరిప్రియ ప్రసూతి సమయంలో మృతి చెందారు. ఆమె మృతికి, మార్కాపురం మండలం అధికారులు సంతాపం తెలియజేసి, కొంతసేపు మౌనం పాటించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమావేశ మందిరంలో సంతాపం వ్యక్తం చేశారు. ఎంపీడీవో హరిప్రియ ఆడబిడ్డ కు జన్మనిచ్చి, ప్రసవ సమయంలో గుండెపోటుతో మృతిచెందినట్లు ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ వి. శ్రీనివాసులు తెలిపారు. ఎంఈఓ రాందాస్ నాయక్, వెలుగు ఏపీఎం పిచ్చయ్య, జూనియర్ అసిస్టెంట్ రామసుబ్బారెడ్డి, సచివాలయ అధికారులు, కార్యాలయ సిబ్బంది సంతాపం తెలియజేసి మౌనం పాటించారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# హెల్మెట్ పై అవగాహన ర్యాలీ



అగ్ని న్యూస్,పెద్దారవీడు (డిసెంబర్ 19): మండలం లోని కుంట, దేవరాజు గట్టు జంక్షన్లో పెద్దారవీడు ఎస్సై అనిల్ కుమార్ హెల్మెట్ పై అవగాహన ర్యాలీని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ హెల్మెట్ ధరించకపోవడం వలన ప్రతి సంవత్సరం కొన్ని వేల మరణాలు సంభవిస్తున్నాయని,అనేకమంది కాళ్లు చేతు లు పోగొట్టుకొని కుటుంబానికి భారమై ఇబ్బంది పడుతున్నారని.. అనేక కుటుంబా లు దిక్కుతోచని స్థితికి వెళ్తున్నాయని, కావున ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయా ణం చేయాలని తెలియజేశారు. హెల్మెట్ లేనియెడల జరిమానాలు విధించడం జర గుతుందని, ఆ జరిమానాలు మూడు నెలల లోపు చెల్లించని వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని, సంబంధిత వాహనదారుల యొక్క లైసెన్సులు ర ద్దు చేయబడతాయని తెలియజేశారు. అంతేకాకుండా వాహనదారులు ప్రతి ఒక్కరు వాహనం యొక్క రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్లను ఎప్పుడూ వాహనం తోనే ఉండేలాగా చూసుకోవాలని, ద్వి చక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించవలెనని, ఎవ్వరు కూడా మద్యం సేవించి వాహనాలను నడపరాదు అని మండల ప్రజలకు అవగాహన కల్పించారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా రాజీనామా చేయాలి

### - కాంగ్రెస్ పార్టీ నిరసన



అగ్ని న్యూస్,ఒంగోలు (డిసెంబర్ 19): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలులోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ చిత్రపటాలను కాంగ్రెస్ పార్టీ జెండాలను చేప ట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులు మోకాళ్ళ మీద కూర్చొని వినూత్నంగా నిరసన తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోం మంత్రి అమిత్ షా, అంబేద్కర్ గురించి అవహేళన చేస్తూ మాట్లాడడాన్ని తప్పు పట్టారు.

# డిఆర్పిలకు మూడు రోజుల ఎఫ్ ఎల్ ఎన్ రిఫ్రెష్మెంట్ ట్రైనింగ్





అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 19):

విద్యా వ్యవస్థకు పునాది అయిన అంగన్వాడీ వ్యవస్థలో విద్యార్థులకు సమగ్ర విద్యను అందించడం ద్వారా బాలల సమ గ్ర అభివృద్ధికి దోహదపడే ముఖ్యమైన కార్యక్రమం ప్రకాశం జిల్లాలో 2 వేదికల లో ఒకటైన జడ్.పి. హెచ్ బాలుర ఉ న్నత పాఠశాలలో గురువారం ప్రారంభమైంది. కోర్సు డైరెక్టర్, ఎంఈఓ బి రాందాస్ నాయక్ ప్రారంభోత్సవ ఉపన్యా సంచేస్తూ, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు సమగ్ర అభివృద్ధి కి సంబంధించినటువంటి ఐదు ప్రముఖమైన డొమెన్స్ ను అభివృద్ధి చేయడంలో అంగన్వాడి ఉపాధ్యాయులకు మౌలికమైన బోధన మెలకువలను ప్రాథమిక అంశా లను అందించి వారిని బలోపేతం చేయడం ద్వారా ప్రాథమిక స్థాయికి పిల్లలను సిద్ధపరచడానికి అవకాశం ఉంటుంది ఈ ప్రభుత్వ ప్రణాళికలో భాగంగా ఉపాధ్యాయులు అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడీ వర్కర్లు ఈ ప్రయత్నాన్ని సఫ లం చేయడానికి ప్రముఖ కారకాలుగా ఉంటారు. ఈ విషయాలను రిఫ్రెష్మెంట్ చేయడం ద్వారా రాబోయే రోజుల్లో గ్రామాల్లోని మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు సమగ్ర అభివృద్ధి చెందుతారు. అలా అభివృద్ధి ద్వారా భారతదే శంలో ఒక కొత్త అభివృద్ధి అయిన తరం తయారవుతుంది అని చెప్పారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూఈ బృహత్ ప్రణాళికకు మనము కూడా ఒక పాత్ర కావడం అభినందనీ యమని అలాగే ఒక ఆరోగ్యకరమైన భారతదేశం తయారు కావడానికి ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ లు ఉత్సాహంగా ప నిచేయాలని తెలిపారు. పిల్లల్లో నూతన తరము, నూతన లక్ష్యంలో నూతన సమగ్ర వ్యక్తి ద్వారా ఆరోగ్యకరమైన తరం తయారవుతుందని, శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన మార్కాపురం డిప్యూటీ ఈవో శామ్యూల్ శిక్షణ యొక్క అంతిమ లక్షణాలను పొందడానికి ఆర్పీలు గ్రౌండ్ లెవెల్లో అంతే ఉత్సాహంతో పాల్గొనాలని ఫలితాలు పొందడానికి తన కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం అర్పి దాస్ మాట్లాడుతూ 3-6 సంవత్సరాల పిల్లలను సమగ్ర అభివృద్ధి చెందించ డంలో, అంగన్వాడీని బలోపేతం చేస్తుందని ఆ బలోపేతమైన అంగన్వాడి వ్యవస్థ ద్వారా సమగ్ర, అభివృద్ధి చెందినటు వంటి విద్యార్థులు గ్రేడ్ వన్ లో చేరుతారని అలాగే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకొని పిల్లలు బాల్యంలో వా రు పొందవలసిన అభివృద్ధిని పొందుతారని తెలిపారు. కార్యక్రమంలో శిక్షకులు లలిత తదితరులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరం పై దాడి



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 19):

మండలం లోని బొడిచర్ల గ్రామంలో పేకాట నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు ఆధ్వర్యంలో పేకాట శిబిరం పై దాడి చేశారు. తర్లుపాడు ఎస్ఐ, మార్కాపురం రూరల్ ఎస్ ఐ, మార్కాపురం పట్టణ టూ టౌన్ ఎస్ఐ లు దాడి చేసి 8మంది వ్యక్తులవద్ద 3,05,800 రూపాయలు,మూడు బైకులు స్వాదీనం చేసుకున్నారు


ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 19):

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా గిద్దలూరు మండలం, ముండ్లపాడు గ్రామంలోని సెయింట్ జాకబ్ పాఠశాల ప్లే గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఎన్ సి సి విద్యార్థులు, స్థానిక నాయకులు పూలమాల శాలువా వేసి ఘన స్వాగతం పలికారు. క్రీడా ప్రాంగణంలో రిబ్బన్ కట్ చేసి కబడ్డీ పోటీలను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియచేశారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ. 40 వేలు, రెండవ బహుమతి రూ. 30 వేలు, మూడవ బహుమతి రూ. 20వేలు, నాల్గవ బహుమతి రూ. 10పదివేలు గా నిర్ణయించారు. టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు మొదటి, రెండవ, మూడవ, నాల్గవ బహుమతులను గిద్దలూరు పట్టణానికి చెందిన 3వ వార్డు కౌన్సిలర్ పాలుగుళ్ళ చిన్న శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు దిలీప్ కుమార్ లు అందచేయనున్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కమిటీ ప్రెసిడెంట్, స్థానిక సర్పంచ్ కడియం శేషగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మినేని వెంకటేశ్వర్లు, జాషువా దానియేలు, వినుకొండ చిన్న, కొమ్మునూరి ఓబయ్య, స్థానికటీడీపీ నాయకులు మండ్ల రంగనాయకులు, బైనగారి ప్రభాకర్, బైలడుగు బాలయ్య, గుర్రం దానియేలు, పందీటి రజిని బాబు, చంద్రశేఖర్, వీర నారాయణ, తదితరులుపాల్గొన్నారు.



## వ్యక్తి ఆత్మహత్య

అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 19) :

మార్కాపురం పట్టణంలో కూల్ డ్రింక్ ఏజెన్సీ నిర్వహిస్తున్న ఉమామహేశ్వర రెడ్డి అనే వ్యక్తి గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు అని స్థానికులు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందులే ఆత్మహత్య కు కారణం అయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు కి భార్య, ఇరువురు సంతానం ఉన్నట్లు తెలుస్తోంది.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

## ద్విచక్ర వాహనం పై ఇద్దరికీ హెల్మెట్ ఉండాల్సిందే.!





### - ఏపీ హైకోర్టు రోడ్డుపైనే చలాన్లు వసూలు
### - బండి సీజ్- ఏపీ పోలీసులకు ఆదేశం

(అగ్ని ప్రతినిధి ,అమరావతి)

ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేసి జూన్ నుంచి సెప్టెంబర్ వరకు 667 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ విషయంపై హైకోర్టు సీరియస్ అయింది. మోటార్ వాహనాల చట్టం అమలు చేయడంలో వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించింది. సిసి కెమెరాలు చూసి చర్యలు తీసుకునే విధానం తగ్గించి నేరుగా రోడ్లపైనే పోలీసులు నిలబడి చలాన్లు వసూలు చేయాలని సూచించింది. హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేయాలంటూ తాము ఇచ్చిన ఆదేశాలను పోలీసులు ఎందుకు లైట్ తీసుకుంటున్నారని హైకోర్టు ప్రశ్నించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సంగ్ ఠాకూర్ నేతృత్వంలోని ధర్మాసనం పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించింది. పోలీసులు నేరుగా రోడ్లపై ఉంటే నేరాల సంఖ్య కూడా తగ్గుతుందని అభిప్రాయపడింది. అక్కడే హెల్మెట్ ఉందా లేదా చూసి రికార్డుల తనిఖీ అన్ని జరిగిపోతాయన్నారు. రాష్ట్రంలో 99 శాతం మంది హెల్మెట్ లేకుండానే వాహనాలు నడుపుతున్నారని, ఇది ఎంత మాత్రం క్షేమం కాదని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. వాహనాలు నడిపే వ్యక్తి కాకుండా వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని కోర్టు ఆదేశించింది. అలాంటి చేయని వారిపై మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది. కొందరు సంవత్సరాలుగా చలాన్లు కట్టలేదని వారిపై సెక్షన్ 167, సెక్షన్ 206 ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. వారి వాహనాలను సీజ్ చేసి లైసెన్స్ రద్దు చేయాలని ఆదేశించింది. ఒక్క హెల్మెట్ విషయమే కాకుండా ఆటోల్లో కూడా పరిమితికి మించి జనాలను ఎక్కిస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడింది. ఇలాంటి చట్ట విరుద్ధమైన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది. ప్రచార మాధ్యమాల్లో యాడ్లు, సైన్ బోర్డుల ద్వారా విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పింది. చలాన్లు ఎలా వేస్తున్నారు? ఎలా వసూలు చేస్తున్నారు? చట్టం కఠినంగా అమలు చేయడానికి తీసుకున్న చర్యలేంటి? రోడ్లపై తనిఖీలకు ఏర్పాటు చేసిన టీంలు ఎన్ని? అన్ని వివరాలతో అఫిడవిట్ వేయాలని పోలీసులను ఆదేశించింది. అనంతరం విచారణ మూడు వారాలకు వాయిదా వేసింది.



## వైకాపా యూత్ జిల్లా అధ్యక్షునిగా శ్రీకాంత్ రెడ్డి

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రకాశం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గా దర్శి నియోజకవర్గం కు చెందిన గొంగటి శ్రీకాంత్ రెడ్డి ని మరోసారి ఎంపిక చేశారు. దర్శి నియోజకవర్గం దొనకొండ మండలం రామాపురం గ్రామానికి చెందిన గొంగటి శ్రీకాంత్ రెడ్డి, గతంలో దొనకొండ మండల జడ్పీటీసీ గా బాధ్యతలు నిర్వహించారు. గత దఫాలో కూడా శ్రీకాంత్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు గా పని చేశారు. తనపై నమ్మకం ఉంచి మరోసారి జిల్లా యూత్ అధ్యక్షుడు గా అవకాశాలు ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి కి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

## - మండల స్థాయి అధికారుల సమావేశం లో కలెక్టర్

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించడం తో పాటు స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించేందుకు ఎప్పటికప్పుడు ట్యాంకులు శుభ్రం చేయడం, క్లోరినేషన్ ప్రక్రియను పటిష్టంగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, ఎంపిడిఓ లు, ఈఓపిఆర్డి లను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి డిఎల్.డి.ఓ లు, ఎంపిడిఓ లు, ఈఓపిఆర్డిలు, ఎపిడిలు, ఎపిఓలతో సమావేశమై గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య ఏర్పాట్లు, జాతీయ ఉపాధి హామీ పథకం అమలు, వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్మాణాలు తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి రోజు పారిశుధ్య ఏర్పాట్ల పై వచ్చే ఫిర్యాదులను అదే రోజు క్లియర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓ లను, ఈఓపిఆర్డిలను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు పటిష్టంగా అమలు జరిగేలా కంట్రోలు రూము ను ఏర్పాటు చేసి ప్రతి రోజు మానిటరింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద జరుగుచున్న పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, ఎంపిడిఓ లు, ఏపిడీలు క్షేత్రస్థాయిలో పర్యటించి ఉపాధి హామీ పనులను మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. వేజ్ సీకర్స్ ని మొబిలైజ్ చేస్తూ, వారికి ఎక్కువ వేతనం అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. సంక్రాంతి నాటికి జిల్లాలో అన్ని మండలాలలో మంజూరై క్యాటిల్ షెడ్స్ నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అమృత్ సరోవర్ పథకం కింద చెరువులను అభివృద్ధి చేయుటకు జిల్లా లోని ప్రతి గ్రామ పంచాయతీలో ఒక చెరువును గుర్తించాలని, ఇప్పటివరకు జిల్లా లోని 729 గ్రామ పంచాయతీల్లో 358 గ్రామాల్లో చెరువులను గుర్తించడం జరిగిందని, మిగిలిన గ్రామాల్లో అభివృద్ధి చేయాల్సిన చెరువులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓ లను ఆదేశించారు. లేబర్ బడ్జెట్ అచీవ్మెంట్ కిసంబంధించి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టినఇంకుడు గుంతల నిర్మాణాలు, రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, ఫారం పాండ్ నిర్మాణాలకు సంబంధించినిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తీ చేయాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓ లను ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. జిల్లా లో హార్టికల్చర్, ప్లాంటేషన్ కింద 2055.2 ఎకరాల విస్తీర్ణంలో 968 పనులు మంజూరు చేయగా 365 పనులు చేపట్టి 782.84 ఎకరాల్లో హార్టికల్చర్ ప్లాంటేషన్ పూర్తి చేయడం జరిగిందని,




మిగిలిన 603 పనులు పూర్తీ చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జాబ్ కార్డ్ వెరిఫికేషన్ పై ఎంపిడిఓ లు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం వుందన్నారు.చేసిన పనికి తప్పని సరిగా నిర్ణీత గడువులోపు పేమెంట్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద సరాసరి వేతనం పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓ లను, ఎపిడిలను ఆదేశించారు. రానున్న వేసవి కాలంను దృష్టి లో వుంచుకొని ఇప్పటి నుండే గ్రామాల్లో అవసరమైన తాగునీటి అవసరాలను గుర్తించి డిమాండ్ సర్వే పక్కాగా చేపట్టి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్, ఆర్. డబ్ల్యూ.ఎస్. అధికారులను ఆదేశించారు. కమ్యూనిటి టాయిలెట్స్ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓ లను ఆదేశించారు. జిల్లా లో చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు లక్ష్యం మేరకు పూర్తీ చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జడ్పి సిఈఓ చిరంజీవి,డ్వామా పిడి జోసఫ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి వెంకట నాయుడు, ఆర్.డబ్ల్యూ. ఎస్. ఎస్ఈ బాల శంకర రావు, డిఎల్.డి.ఓ లు, ఎంపిడిఓ లు, ఈఓ పిఆర్డిలు, ఎపిడి లు, ఎపిఓ తదితరులు పాల్గొన్నారు.

# 'హైందవ శంఖారావానికి' ప్రతి హిందువు కదలి కావాలి

## - బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి పిలుపు

(అగ్ని ప్రతినిధి, విజయవాడ)

దేవాలయాల పరిరక్షణకు హిందువులంతా ఏకం కావాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో హిందూ దేవాలయ పరిరక్షణ కోసం 2025 జనవరి 5 న విజయవాడలో తలపెట్టిన హైందవ శంఖారావం కార్యక్రమానికి ప్రతి ఒక్క హిందువు హాజరై సంఘీభావం తెలపాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆలయాల వ్యవస్థను రక్షించుకునేందుకు హిందువులంతా ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న ఏలూరి.. లేదంటే హిందుత్వానికి ముప్పు పొంచి ఉందన్నారు. హిందువులంతా వసుదైక కుటుంబం అనే భావనతో ముందుకు సాగాలని కోరారు. అలాగే దేశంలోని ప్రజలందరూ బంగ్లాదేశ్ హిందువులు, ఆలయాలపై జరుగుతున్న అమానుషాలను ఖండించాలని, పార్టీలకతీతంగా నిరసించాలన్నారు.కేవలం బంగ్లాదేశ్ లోనే కాదు పాకిస్థాన్ లో కూడా అక్కడి హిందువుల మీద పగబట్టారని.. కొన్ని చోట్లా వారిని చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రపంచంలో భారత్ శక్తివంతంగా మారకుండా నిరోధించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆయన.. దేశం యొక్క భద్రత, ఐక్యత, సమగ్రతను దెబ్బతీసే కుట్ర జరుగుతోంది కాబట్టి దీన్ని ఎదిరించాలంటే హిందువులంతా ఒకే తాటిపై నిలబడి పోరాడాలన్నారు.. హిందువుల ఐక్యతను చాటిచెప్పే హైందవ శంఖారావానికి ప్రతి ఒక్కరూ తప్పక హాజరు కావాలని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కోరారు.



ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వినతులు స్వీకరించిన మంత్రి డోల



(అగ్ని ప్రతినిధి, అమరావతి)

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. క్యాబినెట్ సమావేశం తరువాత గురువారం వెలగపూడి సచివాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వినతులు స్వీకరించి,వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## చంద్రబాబు తో భేటీ అయిన ఎమ్మెల్యే ఉగ్ర

### - నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి



(అగ్ని ప్రతినిధి, కనిగిరి)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును గురువారం అమరావతిలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు. ఉగ్ర నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కనిగిరి ప్రాంతంలో చేసిన అభివృద్ధి పనుల గురించి సీఎం చంద్రబాబుకు వివరించారు. నిలిచి పోయిన త్రిబుల్ ఐటీ పనులు రోడ్డు నిర్మాణ పనులు తదితర అభివృద్ధి పనులకు సంబంధించి వినతి పత్రాన్ని సీఎం చంద్రబాబుకు అందజేశారు. కనిగిరి నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు అందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఉగ్ర తెలిపారు. అనంతరం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో 50 లక్షలు దాతలు అందజేసిన నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన కంగారు కేర్ సెంటర్ గురించి సీఎంకు వివరించారు.



# చినమనగుండం లో రెవెన్యూ సదస్సు




అగ్ని న్యూస్,కొనకనమిట్ల (డిసెంబర్ 19):

మండలం లోని చినమనగుండం గ్రామం లో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మండల తహశీల్దార్ ఆవుల సురేష్, ఇతర సిబ్బంది పాల్గొని అర్జీలు స్వీకరించారు. గ్రామం లో మొత్తం 21 అర్జీలు వచ్చాయని వాటిలో 8 అర్జీలు అక్కడికక్కడే పరిష్కరించినట్లు తెలిపారు. అనంతరం కాలనీ సందర్శించి,అంగన్వాడి కేంద్రం, ఎంపీపీ స్కూల్ తనిఖీ చేశారు. స్థానికుల కోరిక మేరకు స్మశానం దారి సమస్య పై దృష్టి సారించారు. విజిట్ చేసి నోటీసులు ఇచ్చి పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ యంవియన్ దిలీప్ కుమార్, ఆర్ఐ మహాదేవరెడ్డి, సర్వేయర్ హేమంత్, వినోద్ ,రమేష్, రాణా ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి



కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దాంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)